వైఎస్సార్‌ సీపీ నాయకులకు పదవులు

దర్శి: నియోజకవర్గంలో వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్‌ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నియోజకవర్గంలోని పలువురు వైఎస్సార్‌ సీపీ నాయకులకు జిల్లా పదవులు కేటాయించారు. జిలా యూత్‌ సెక్రటరీలుగా యరమల మధుసూదన్‌రెడ్డి, మార్తు ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా నలదిమ్ము యోగిరెడ్డి, మహిళా విభాగం సెక్రటరీలుగా సీహెచ్‌ సుశీలా ప్రతాప్‌, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా సయ్యద్‌ సైరాభాను, ఇందూరి పద్మ, రైతు విభాగం ఉపాధ్యక్షుడు మానం వెంకటరావు, కార్యదర్శి సంగు కొండారెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా బత్తిన నరశింహారావు, కుమ్మిత చిన్ననాగిరెడ్డి, బీసీ సెల్‌ జనరల్‌ సెక్రటరీలుగా చిమటా సుబ్బారావు, బట్టు రాము, సెక్రటరీగా చెరుకూరి జగన్‌ మోహన్‌రావు, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా మూడమంచు వెంకటేశ్వర్లు, ఎస్సీసెల్‌ జనరల్‌ సెక్రటరీగా పూనూరి దేవదానం, సెక్రటరీగా కంబంపాటి సన్నీబాబు, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా కొంగలేటి మోషె, నునె రవి కుమార్‌, తాతపూడి శాంతకుమార్‌, ఎస్టీసెల్‌ జనరల్‌ సెక్రటరీగా దేవరకొండ శ్రీను, సెక్రటరీగా ఇట్లా శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా మేకల నాగేశ్వరరావు, దేవసొత్తు విజయ్‌కుమార్‌ నాయక్‌, స్టూడెంట్‌ వింగ్‌ ఉపాధ్యక్షుడిగా పడిగపాటి అంజిరెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా వెన్నపూస శ్రీధర్‌రెడ్డి, పోలేపల్లి నాగేశ్వరరావు, మైనార్టీ సెల్‌ జనరల్‌ సెక్రటరీగా ఎస్‌కే రహమ్‌తుల్లా, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా ఎస్‌కే మౌలాలి, సయ్యద్‌ ముజాయిద్‌, షేక్‌ కాలేషా వలి, బూత్‌ కమిటీ ఉపాధ్యక్షుడిగా కటకం శెట్టి శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్‌ మెండర్‌లుగా గుమ్మా ఆదినారాయణ, శీలం రామసత్యనారాయణరెడ్డి, క్రిస్టియన్‌ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా నగరికంటి ఏసన్న, సెక్రటరీగా గుంటు జాకబ్‌, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా గామెపూడి జగన్‌కృపారావు, కల్చరల్‌ ఉపాధ్యక్షులుగా వరికూటి వెంకటేశ్వర్లు, జనరల్‌ సెక్రటరీగా కుందురు నరశింహారెడ్డి, సెక్రటరీ వేగినాటి వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా పులిమి శివకృష్ణ, డాక్టర్స్‌ వింగ్‌ జనరల్‌ సెక్రటరీగా కే వెంకటేశ్వరరెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా ఎస్‌కే మస్తాన్‌వలి, కాసా గంగిరెడ్డి, గ్రీవెన్స్‌సెల్‌ కమిటీ ఉపాధ్యక్షుడిగా కోట మన్నెరెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా కొట్టం వెంకటరెడ్డిలు ఉన్నారు.

మేధావుల ఫోరమ్‌ జనరల్‌ సెక్రటరీగా విప్పర్ల సుబ్బయ్య..

సెక్రటరీగా అడ్డగిరి నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా గుమ్మా వెంకటేశ్వర్లు, ఐటీ వింగ్‌ ఉపాధ్యక్షులుగా ముల్లంగి శ్రీనివాసరెడ్డి, సెక్రటరీగా పీవీ రెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా సీహెచ్‌ వెంకటసాయి, సారెడ్డి జయరామిరెడ్డి, లీగల్‌ సెల్‌ జనరల్‌ సెక్రటరీగా గోపు శ్రీనివాసరెడ్డి, సెక్రటరీగా బీ నాగేశ్వరరెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా పసుమర్తి వెంకటరావు, మున్సిపల్‌ వింగ ఉపాధ్యక్షులుగా మేడగం మోహన్‌రెడ్డి, సెక్రటరీగా కట్టెకోట హరీష్‌, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా పానెం మసున్‌వలి, దొంతా ఏడుకొండలు, పంచాయతీ రాజ్‌ వింగ్‌ ఉపాధ్యక్షుడిగా కోరే సుబ్బారావు, సెక్రటరీగా బండి గోపాల్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా బండారు సామ్యూల్‌ రాజు, పబ్లిసిటీ వింగ్‌ ఉపాధ్యక్షుడిగా పీ డగ్లస్‌, సెక్రటరీగా గుడ్లా గోపాల్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా ఐనోలు వెంకటేశ్వర్లు, ఆర్‌టీఐ వింగ్‌ జనరల్‌ సెక్రటరీలుగా యు ప్రసాద్‌, కంభంపాటి జోసప్‌, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా చీరాల ఇజ్రాయేల్‌, సోషల్‌ మీడియా వింగ్‌ జనరల్‌ సెక్రటరీగా ఎస్‌ మోహన్‌చౌదరి, సెక్రటరీగా వేమిరెడ్డి సుధాకర్‌ రెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా బొజ్జా సంజీవ్‌కుమార్‌, ఎస్‌కే మౌలాలి, కీర్తి నాగమూర్తి, వాణిజ్య విభాగంసెక్రటరీ అమరా వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా సముద్రాల సత్యనారాయణ, దేవతి శ్రీనివాసులు, వలంటీర్స్‌ వింగ్‌ ఉపాధ్యక్షుడిగా బొంతా రంగారెడ్డి, సెక్రటరీ కైపు వినోద్‌ రెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌ సీహెచ్‌ రాజశేఖర్‌రెడ్డి, ట్రేడ్‌ యూనియన్‌ సెక్రటరీగా వల్లభనేని వీరాచారి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా ఏరువ రమణారెడ్డిలను ఎన్నుకున్నారు. తమపై నమ్మకం ఉంచి పదవులు ఇచ్చిన ఎమ్మెల్యే బూచేపల్లి, వెంకాయమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు.



గ్రామంలో మురుగుతో నిండిన అంతర్గత రోడ్డు



డ్రైనేజ్‌ లేక రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు



గుంతలమయమైన పడమరనాయుడిపాలెం వెళ్లే రోడ్డు



కడపరాజుపల్లెలో రోడ్లపై నిలిచిన మురుగునీరు

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. పత్తాలేని అధికారులు

- డ్రైనేజీల్లా మారిన అంతర్గత రోడ్లు
- గ్రామాల్లో ఎటు చూసినా దుర్గంధమే
- నమస్యల వలయంలో పడమరనాయుడుపాలెం
- బురద దారులు.. బండెడు కష్టాలు

కురిచేడు: గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తాయారైంది. చినుకుపడితే చాలు చిత్తడిగా మారిన రోడ్లు దర్శనమిస్తున్నాయి. అంతేకాదు రోడ్లన్నీ డ్రైనీజీలా పొంగిపొర్లుతున్నాయి. మండలంలో అదో మారుమూల గ్రామం. గ్రామానికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనాలు, ఆటోలే దిక్కు. రవాణా సౌకర్యం లేదు, డ్రైనేజి వ్యవస్థ లేదు. అదే మండలంలోని పడమరనాయుడుపాలెం గ్రామం. గతంలో ఆ గ్రామానికి ఆర్టీసీ బస్సులు నాలుగుసార్లు తిరిగేవి. మండలానికి మారుమూలన ఉండటంతో ఏ చిన్న అవసరమైనా కురిచేడు రావాల్సిన పరిస్థితి. అంతే కాకుండా ఆ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆ గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో అటవీప్రాంతంలో వల్లేల యానాదికాలనీలో ఎస్టీలు నివసిస్తుంటారు. వారందరికి కూడా మండల కేంద్రానికి రావాల్సిన పరిస్థితి. అవసరాలే కాదు ఏ చిన్న అనారోగ్యమైనా ఏ గ్రామానికి వెళ్లాలన్నా మండల కేంద్రానికి రావాల్సి ఉంటుంది.

అధ్వానంగా రోడ్లు..

ఆ గ్రామానికి వేళ్లే రోడ్డు మాత్రమే కాదు గ్రామంలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గ్రామంలో పశుసంపద ఎక్కువగా ఉండటం, గ్రామప్రజలు అందరూ వ్యవసాయదారులు కావటంతో పశువుల కొష్టాలు, నివాసాలు కలిసి ఉంటాయి. దిబ్బలు సైతం ఇళ్ల పక్కనే ఉండటం, డ్రైనేజి వ్యవస్థ లేకపోవటం వలన గ్రామంలో ఎక్కడ చూసినా మురుగు పేరుకపోయి దుర్గంధం వెదజల్లుతూ ఉంటుంది. గ్రామానికి మంజూరైన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్‌ క్లినిక్‌లను గత ప్రభుత్వం నిర్మించినా గ్రామంలో పోటీల వలన వాటిని ప్రారంభించలేకపోయారు. అంతే కాకుండా గ్రామానికి జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల మంజూరైనా దాని నిర్మాణంలోను కూటమి నాయకుల ఆదిపత్యపోరుతో అది నిలిచిపోయింది. ప్రస్తుత శాసనసభ్యుడు డాక్టర్‌ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాఠశాలకు అవసరమైన స్థలాన్ని తమసొంత నిధులతో కొనుగోలు చేసి ఇచ్చారు. దాని నిర్మాణం కూడా పూర్తిచేసుకోవటంలో విఫలమయ్యారు. నాయకుల మధ్య ఉన్న ఆధిపత్యపోరును ఆసరాగా చేసుకున్న అధికారులు గ్రామాన్ని పట్టించుకోకుండా వదిలివేశారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్‌ కావటంతోపాటు సీజనల్‌ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున అధికారులు చొరవతీసుకుని గ్రామంలోని డ్రైనేజి వ్యవస్థ, అంతర్గత రోడ్ల నిర్మాణం లాంటి ముఖ్యమైన పనులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కడపరాజుపల్లెలో అపరిశుభ్రంగా ఉన్న నీటి ట్యాంకు

పెద్దదోర్నాల: మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న మోస్తారు వర్షాలకు గ్రామాల్లోని అంతర్గత రహదారులు చిత్తడిగా మారుతున్నాయి. దీంతో కాలు తీసి కాలు వేయలేని స్థితిలో రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. మండల పరిధిలోని కడపరాజుపల్లెలోని రహదారులు చిత్తడిగా మారి పల్లె ప్రజలకు చిరాకు పుట్టిస్తున్నాయి. దీంతో పాటు నీటి ట్యాంకుల వద్ద లీకేజీలతో అపరిశుభ్ర వాతావరణం ఉండటంతో అంటు వ్యాదులు ప్రబలుతున్నాయి. బురద రోడ్లతో ప్రజలు బయటుకు వేళ్లేందుకు జంకుతున్నారు. రహదారులపై నిలిచిన మురుగు నీటి వల్ల దోమలు విజృంభించి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని పల్లె వాసులు ఆరోపిస్తున్నారు. మండలంలోని 14 పంచాయతీల్లో దాదాపు ఇవే దృశ్యాలు కళ్లకు కనిపిస్తాయి. అధికారులు పనుల ఎంపికలో ప్రాధాన్యత పాటించటంలేదన్న విమర్శలు వస్తున్నాయి. రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో అవసరం లేని చోట నిధులు వెచ్చిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

బాణసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి



టపాసుల దుకాణాలను తనిఖీలు చేస్తున్న సీఐ అజయ్‌కుమార్‌



మల్లికార్జునరావు, ఎస్సై

పెద్దదోర్నాల: దీపావళి పర్వదినాన్ని పుర్కరించుకుని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాలను యర్రగొండపాలెం నూతన సీఐ అజయ్‌కుమార్‌ ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన దుకాణాదారులకు పలు సూచనలు చేశారు. టపాసులు అమ్మే వ్యాపారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జన సంచారం లేని ప్రదేశాలలో టపాసుల విక్రయం చేపట్టాలన్నారు. తనిఖీల్లో ఏఎస్సై కృష్ణమూర్తి, రైటర్‌ మోహన్‌ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు: బాణసంచా దుకాణాల ఏర్పాటుకు అనుమతులు తప్పకుండా తీసుకోవాలని ఎస్సై ఎస్‌. మల్లికార్జున రావు అన్నారు. లైసెన్స్‌ లేకుండా ఎవరైనా దీపావళి మందులు విక్రయిస్తే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆలయాల్లో భక్తుల పూజలు

పెద్దారవీడు: మండలంలో గుండంచర్ల గ్రామం సమీపంలో నల్లమల అడవిలో వెలసిన గంగాభవానీ వేనూతల కాటమరాజుస్వామి, మండల కేంద్రం పెద్దారవీడు గ్రామం సమీపంలో వెలసిన అంకాళమ్మ దేవత, ఎస్‌ కొత్తపల్లి గ్రామం సమీపంలో వెలసిన నాగాంజనేయస్వామి పుట్టకు ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కాటమరాజుస్వామి, గంగభవానీ దేవతకు అభిషేకాలు, కుంకుమార్చన, పూజలు చేసి పట్టువస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అంకాళమ్మ దేవతకు పసుపు, కుంకుమ, చీరలు, గాజులు, నాగమయ్య పుట్టకు పాలు, పండ్లు సమర్పించారు. ఆలయాల ప్రాంగణంలో పొంగళ్లు తయారు చేసి స్వామి, అమ్మవార్లకు చెల్లించారు.

వైభవంగా పోలేరమ్మ దేవర బోనాలు

పుల్లలచెరువు: గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ తల్లి దేవరకు గ్రామంలోని భక్తులు ఆదివారం బోనాలు సమర్పించారు. గత మూడు రోజులుగా గ్రామంలో ఉన్న గ్రామ దేవతకు జలాభిషేకాలు నిర్వహించి, శనివారం వనభోజనాలు నిర్వహించారు. గ్రామంలోని భక్తులు మేళతాలాలతో ఊరేగింపుగా కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురిసి పాడి పంటలు బాగా పండాలని కోరుకున్నారు.

వైభవంగా దర్గా గ్యార్మీ ఉత్సవం

కురిచేడు: మండల కేంద్రమైన కురిచేడు వినుకొండ రోడ్డులో ఉన్న జెండా చెట్టువద్ద ఆదివారం మహబూబ్‌ సుభానీ దర్గా గ్యార్మీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దర్గాను ప్రత్యేకంగా అలంకరించి విద్యుత్‌ కాంతులు ఏర్పాటు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లింలు ఈ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్యేక వాహనంపై ఏర్పాటు చేసిన జెండాలను గ్రామంలో ఊరేగించారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు.

గురుకుల పాఠశాలకు జనరేటర్‌ బహూకరణ

దర్శి: పట్టణంలో ఎన్‌ఎస్పీ కాలనీ గురుకుల పాఠశాలకు రోటరీ క్లబ్‌ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి జనరేటర్‌ను అందజేసి తన దాతృత్వం చాటుకున్నారు. విద్యుత్‌ కోతల సమయంలో చదువుకుంటున్న సుమారు 600 మంది విద్యార్థుల చదువుకు అసౌకర్యం కలుగుతోందని విషయం తెలుసుకున్న నాగేశ్వరరెడ్డి ఈ జనరేటర్‌ను బహూకరించారు. సమారు రూ. 75వేల విలువ గల 5 కేవీఏ సామర్థ్యం గల నూతన జనరేటర్‌ను తన సొంత నిధులతో విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్‌ గవర్నర్‌ డాక్టర్‌ రామ్‌ప్రసాద్‌, సభ్యులు అసిస్టెంట్‌ గవర్నర్‌ అంకమ్మ చౌదరి, సెక్రటరీ నారాయణరెడ్డి, ట్రెజరర్‌ కే రమణారెడ్డి, సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్‌ కాలేజీల ప్రైవేటీకరణతో పేదలకు కష్టాలు



సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

పెద్దదోర్నాల: ప్రభుత్వ మెడికల్‌ కాలేజీలను ప్రైవేట్‌ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా మండల పరిధిలోని చిన్నగుడిపాడు, నల్లగుంట్లలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ ఆదేశాలతో మండల పార్టీ కన్వీనర్‌ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు సంతకాల సేకరణలో పాల్గొన్నారు. పవన్‌కుమార్‌, ఒంటేరు నాగేశ్వరరావు, వడ్లమూడి రమణయ్య, వైస్‌ సర్పంచ్‌ యేరువ గాలిరెడ్డి, మాజీ డీలర్‌ ఒంటేరు ఆంజనేయులు, షోషల్‌ మీడియా మండల కన్వీనర్‌ బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఎస్టీసెల్‌ నాయకుడు కాశీరాంనాయక్‌, మొద్దు తిరుపతిరావు, రోజ్‌మేరి, సీమోన్‌ తదితరులు పాల్గొన్నారు.